This Question Paper consists of 32 questions and 8 printed pages.

Roll No. | | | | | | | | | | | | | Code No. **52/S/A/T**

Set **A**

# TELUGU

## (తెలుగు)

## (205)

Day and Date of Examination ____________________

Signature of Invigilators 1. ____________________

2. ____________________

---

సూచనలు :

1. అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నపత్రం తొలి పుటపై వేయాలి.
2. ప్రశ్నపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నపత్రం తొలిపుట పై భాగంలోని పుటల సంఖ్యతో సరి పోయిందో, లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది, లేనిది కూడ సరిచూచుకోవాలి.
3. సంక్షిప్త (**ఆబ్జెక్టివ్**) ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు **A, B, C, D** అనే నాలుగు జవాబులున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలో రాయాలి.
4. సంక్షిప్త ప్రశ్నలకు వేరుగా సమయాన్ని కేటాయించలేదు. అన్ని ప్రశ్నలకు నిర్దేశిత గడువులో జవాబులు రాయాలి.
5. సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమిస్తే అనర్హులుగా గుర్తింపబడతారు.
6. ప్రశ్నపత్రం కోడ్ నెం. **52/S/A/T-A** సమాధాన పత్రం మీద రాయాలి.

# TELUGU

## (తెలుగు)

## (205)

సమయం : 3 గంటలు ]　　　　　　　　　　　　　　　　　[ గరిష్ఠ మార్కులు : 100

**గమనిక :**

1. **అన్ని** ప్రశ్నలకు జవాబులు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు మార్కులు సూచింపబడినవి.
3. నిర్దేశిత సమయంలోనే జవాబులు రాయాలి.

---

బహుళైచ్ఛిక ప్రశ్నలు వీటి సమాధానాలు మీ జవాబు పత్రంలో గుర్తించండి.　　　　**10x1=10**

**1.** సత్యాగ్రహ సమర శంఖం పూరించిందెవరు ?

(A) జాషువా　(B) గురజాడ　(C) గాంధీజీ　(D) అల్లూరి

**2.** అమరావతి నగరం ఏ నదీ తీరంలో ఉన్నది ?

(A) గంగ　(B) కృష్ణ　(C) గోదావరి　(D) యమున

**3.** ''చదవని వాడజ్ఞుండగు''–అని అన్నవారెవరు ?

(A) ప్రహ్లాదుడు　(B) హిరణ్యకశిపుడు　(C) చండామార్కులు　(D) శుకుడు

**4.** విజయనగర రాజ్య స్థాపన జరిగిన కాలం :

(A) క్రీ.శ. 1530　(B) క్రీ.శ. 1350　(C) క్రీ.శ. 1336　(D) క్రీ.శ. 1570

**5.** తుల్యభాగుడు ఒక :

(A) సిద్ధుడు　(B) కిన్నెరుడు　(C) సాధ్యుడు　(D) రాక్షసుడు

6. సుభద్రా కల్యాణ కావ్యం రచించినదెవరు ?

(A) మొల్ల (B) తిమ్మక్క (C) శ్రీనాథుడు (D) భాస్కరుడు

7. ఎన్నికల భాగోతం రాసినవారెవరు ?

(A) కందుకూరి (B) కాళ్లకూరి (C) పానుగంటి (D) చిలకమర్తి

8. మీ పేరేమిటి – వాక్యం చివర్లో ఉండవలసిన గుర్తు :

(A) ! (B) ? (C) , (D) ఇవేవీ కావు

9. నీవేమైనా చేయగలవు పాఠం ఏ గ్రంథంలోనిది ?

(A) పాలేరు (B) మధుబాల (C) పాటలతోట (D) దీపసభ

10. కింది వారిలో సంఘసంస్కర్త ఎవరు ?

(A) నెహ్రూ (B) అల్లూరి (C) శివాజీ (D) బ్రహ్మంగారు

11. బోయి భీమన్న మీకిచ్చిన సందేశం ఏది ? **5**

**లేదా**

సమాచార రంగంలో ఇంటర్నెట్ పాత్ర ఏమి ?

12. పైన తీయుని మాతృభక్తి తెల్పండి. **5**

**లేదా**

గిరిజనుల జీవన విధానాలేమి ?

13. సీతాస్వయం వర విశేషాలేవి ? **4**

**లేదా**

సంగతం ఆపాత మధురమని వివరించండి.

**14.** రాయప్రోలు రచనల గురించి రాయండి. **4**

**లేదా**

ఒక పౌర క్రీడను గురించి రాయండి.

**15.** కార్యసాధకుని గురించి రాయండి. **4**

**లేదా**

లిపి ప్రయోజనాలు తెలపండి.

**16.** కింది వాటిల్లో **ఆరింటికి** జవాబులు రాయండి. **6x3=18**

(అ) కృష్ణుడి చదువు

(ఆ) భిన్నత్వంలో ఏకత్వం

(ఇ) దాశరథి కృష్ణమాచార్యులు

(ఈ) తాళ్లపాక తిమ్మక్క రచనలు

(ఉ) ప్రహ్లాదుడు

(ఊ) గాలి కాలుష్య నివారణ

(ఎ) జాఘువా వర్ణించిన మహాత్ముడు

(ఏ) పుట్టపర్తి నారాయణా చార్యుల రచనలు

(ఐ) కొంగ దొంగ తపస్సు

(ఒ) శాస్త్రదృష్టి వలన ప్రయోజనాలు ఏవి ?

**17.** (A) కింది పద్యాల్లో **ఒక** దానికి ప్రతిపదార్థం, తాత్పర్యం రాయండి. **5**

ఇనవంశోద్భవుడైన రాఘవుడు, భూమీశాత్మజుల్, వేడ్క తో
డను వీక్షింప, మునీశ్వరుండలరఁ, గోదండంబు చేనంది, చి
వ్వన మోపెట్టి, గుణంబుపట్టి, పటు బాహాశక్తితోఁ దీనినం
దునియెంజాపము భూరి ఘోషమున, వార్ముల్ ప్రోయు చందంబునన్.

**లేదా**

(B) దానము సేయఁగోరి వదాన్యునకీయఁగ శక్తిలేనిచో

నైన పరోపకారమునకై యొక దిక్కున దెచ్చియైన నీ

బూనును, మేఘుడంబుధికి బోయి జలంబులదెచ్చి యీయడే

వాన సమస్త జీవులకు వాంఛిత మింపెసలార భాస్కరా !

18. మద్రాసు వెళ్లే రైల్లో పార్వతీశం అనుభవాలు. 5

**లేదా**

ఇంగ్లండు ప్రయాణానికి పార్వతీశం ఏర్పాట్లు.

19. పార్వతీశం చెన్నయ్‌లో పొందిన అనుభవాలు. 4

**లేదా**

పార్వతీశం ప్రయాణంలోని ఒక హాస్య సన్నివేశం.

20. కింది వాటిల్లో **రెంటికి** జవాబులు రాయండి. 2x3=6

(అ) పార్వతీశం వ్యక్తిత్వం

(ఆ) థామస్ కుక్‌వారు పార్వతీశానికి చేసిన సాయం

(ఇ) కొలంబో ప్రయాణంలో పార్వతీశం అనుభవాలు

21. కింది వాటిల్లో **ఒకదానికి** పది వాక్యాలు రాయండి. 3

(అ) ప్రజాస్వామ్యం–ఎన్నికలు

(ఆ) మీ ఎన్నికల అనుభవాలు మిత్రుడికి జాబు రాసి తెల్పండి.

(ఇ) సమాజ సేవ – విద్యార్థుల కృషి

22. (A) కింది పద్యానికి భావం రాయండి. **3**

చాకి కోకలుదికి చీకాకుపడ జేసి
మైలదీసి లెస్స మడిచినట్లు
బుద్ధిజెప్పువాడు గుద్దితీసేమయా !
విశ్వదాభిరామ! వినురవేమ!

**లేదా**

(B) కింది వచనం చదివి దాని కిందున్న ప్రశ్నలకు జవాబులు రాయండి.

1993 సం॥ గాంధీ జయంతి నుంచి మహిళా సమృద్ధి యోజన మన దేశంలో అమలైంది ఈ పథకం గ్రామీణ పేదలకు తోడ్పడుతుంది వాళ్లసంఖ్య జనాభాలో 70 శాతం దీని తర్వాత డ్వాక్రా సంఘాల కృషి ప్రారంభమైంది. ఇది కూడా పేద మహిళల అభివృద్ధి కోసమే !

**ప్రశ్నలు :**

(1) మొదట మహిళా సమృద్ధి యోజన ఎప్పుడు మొదలైంది ?

(2) డ్వాక్రా పథకం ఉద్దేశం ఏది ?

(3) దేశజనాభాలో పేద గ్రామీణులెందరు ?

23. (A) కింది **రెండు** పలుకుబళ్లకు అర్థాలు రాసి, వాక్య ప్రయోగాలు చేయండి. **2x2=4**

(అ) కాలికిబుద్ధి చెప్పు (ఆ) దాసోహమను

(ఇ) కడుపు మండు (ఈ) అడుగు జాడలు

**లేదా**

(B) కింది వాటిల్లో **రెంటిని** వివరించి ఉదాహరణలివ్వండి.

(అ) ఊష్మాలు (ఆ) సరళాలు

(ఇ) కారకం (ఈ) విధ్యర్థక వాక్యం

24. అతిశయోక్తి లేక వృత్యను ప్రాస అలంకారం తెల్పండి. **2**

25. కంద పద్యలక్షణాలు తెల్పండి. **3**

**లేదా**

''ఉత్సాహ ప్రభు మంత్ర శక్తియుతమైయుద్యోగ సంరూఢ సం''

పై పద్యపాదంలో గణాలు గుర్తించి అది ఏ పద్యపాదమో, యతీ, ప్రాసలేవో తెల్పండి.

26. కింది వాటిల్లో **రెండు** సమాసాలు వివరించండి. **2**

(అ) ముక్కంటి (ఆ) గంగానది

(ఇ) అన్నదమ్ములు (ఈ) రామబాణము

27. (A) కింది వాటిల్లో **రెంటికి** సంధికార్యాలు తెల్పండి. **2**

(అ) ఎచ్చోట (ఆ) మాయత్త

(ఇ) సూక్తి (ఈ) దేవర్షి

**లేదా**

(B) ''నన్నయ గొప్ప కవి ఆయన భారతం ఆంధ్రీకరించాడు''

పై వాక్యంలోని భాషా భాగాలు గుర్తించండి.

28. కింది వాటిల్లో **ఒక**దానికి అర్థం, వ్యుత్పత్తి రాయండి. **1**

(అ) అక్షరం (ఆ) దైత్యులు

(ఇ) అంబుధా (ఈ) క్షితిజ

29. కింది పదాలకు ప్రకృతి–వికృతులు రాయండి. **2**

(అ) దిష్టి (ఆ) సిరి

(ఇ) శిఖ (ఈ) పక్షి

**30.** కింది వాటిల్లో **రెంటికి** నానార్థాలు రాయండి. **2**

(A) (అ) ఫలం (ఆ) గురువు

(ఇ) హరి (ఈ) మిత్రుడు

**లేదా**

(B) కింది వాటిల్లో **రెంటికి** పర్యాయ పదాలు రాయండి.

(అ) ఉవిద (ఆ) ఉదకం

(ఇ) వృక్షం (ఈ) గరుడుడు

**31.** మీ పాఠ్యాంశాలాధారంగా కింది ఖాళీలు పూరించండి. **3**

(అ) విద్యనెరుంగనివాడు __________.

(ఆ) 1928 లో భారత దేశానికి __________ ఆటలో స్వర్ణం లభించింది.

(ఇ) భిన్నత్వంలో ఏకత్వంచాదేవి మన__________.

**32.** కింది పదాలను నిఘంటు క్రమంలో అమర్చి, అర్థాలు రాయండి. **3**

(అ) ఉవ్విళ్లూరు (ఆ) హరుడు

(ఇ) మృగరాజు (ఈ) అచ్చెరువు

(ఉ) ధనదుడు (ఊ) వృషభము

**- o O o -**